నేటి నుంచి కుటుంబ నిర్ధారణ ప్రక్రియ

ఖమ్మం రూరల్, ఆగస్టు 27 : పంటల రుణమాఫీ ప్రక్రియకు సంభందించి నేటి నుంచి ఇంటింటి సందర్శన లో భాగంగా కుటుంబ నిర్ధారణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఏవో ఉమా నగేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం గుదిమళ్లలో వ్యవసాయశాఖ అధికారులు పర్యటిస్తారన్నారు. రేషన్‌కార్డు సంబంధిత సమస్య కలిగి రుణమాఫీ రాని రైతులు కుటుంబ సభ్యుల ఆదార్‌కార్డులతోపాటూ సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో అందుబాటులో ఉండాలన్నారు. మండల వ్యాప్తంగా రేషన్‌కార్డు సమస్య ఉన్నటువంటి మొత్తం 822మంది రైతులు ఉన్నారని, ఇందుకు సంబంధించి గ్రామాల వారీగా ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు తెలిపారు

నేడు రుణమాఫీపై గ్రామసభలు

వేంసూరు, ఆగస్టు 27: రైతు రుణమాఫీ కానీ రైతుల కోసం మండలంలోని లింగపాలెం, ఎర్రగుంటపాడు గ్రామపంచాయతీల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి పీ.రామ్మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉద్యోగ ప్రణాళికలపై అవగాహన

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 27 : నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో మంగళవారం ఉద్యోగ ప్రణాళికలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, పోటీ ప్రపంచంలో మనుగడ సులభమవుతుందన్నారు. ఒరాకిల్, హెరేడియస్, వోడ్మేడ్ సంస్థల ఆధ్వర్యంలో లెర్నింగ్ పాత్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై వివరించామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

మారుతున్న జీవనశైలితో బ్రెస్ట్ క్యాన్సర్లు...

వేగంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మహిళలు ఎదుర్కొంటున్న వ్యాధుల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటని యూవుయ్ కెన్-యువరాజ్‌సింగ్ ఫౌండేషన్ రీజనల్ డైరక్టర్ రీసాశెరిల్ అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆమె ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ అధికారులు విచారణ

పెనుబల్లి, ఆగస్టు 27: కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని కల్లూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన బాలసుందరరావు అనే వ్యక్తి పాపను కొనుగోలు చేసినట్లు వచ్చిన అభియోగంపై మంగళవారం ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలజ్యోతి, ఏసీడీపీవో రత్తమ్మ, సూపర్‌వైజర్ వెంకటమ్మ ప్రాథమిక విచారణ చేపట్టారు. ఏ పాపను మేము తెచ్చుకోలేదని, ఈ విషయంపై మాకు ఏ సంబంధం లేదని బాలసుందరరావు చెప్పి కుటుంబ సభ్యుల సమక్షంలో సీడీపీవోకు రాసి ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్యలక్ష్మి భోజనంపై తల్లులకు, అవగాహన, కల్పించారు.

30న క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

వైరాటౌన్, ఆగస్ట్ 27: కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమ్మజన సేవా సమితి వైరా బోడేపూడి వైద్యశిబిరం వైరా ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేస్తున్నామని కమ్మజన సేవా సమితి అధ్యక్షుడు చింతనిప్పు వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలస్యమైనా న్యాయమే గెలిచింది..

వైరాటౌన్, ఆగస్ట్ 27: ఆలస్యమైనా న్యాయమే గెలిచింది.. కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారు. ఇది రాజకీయ ప్రేరేపిత కుట్ర అని, చివరి న్యాయమే గెలిచింది అని వైరా మున్సిపాల్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మంగళవారం ఒక ప్రకట

కవిత విడుదల పట్ల బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

చింతకాని, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. పలు గ్రామాల్లో పటాకులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం, కూడలి వద్ద మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణసంచా పేల్చి, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. కాంగ్రెస్, బీజేపీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ రాజకీయ క్రీడలో భాగంగా ఎమ్మెల్సీ కవిత అక్రమంగా అరెస్టులు చేశారని, న్యాయం గెలించిందన్నారు. పార్టీ నాయకులు పెంట్యాల పుల్లయ్య, గురజాల హనుమంతరావు, బోడ్డు వెంకట్రామారావు, పఠాన్ షబ్బీర్‌ఖాన్, నన్నకోటయ్య, వేముల నర్సయ్య, పోనుగోటి రత్నాకర్, పాపినేని రంగారావు, కాళంగి డేవిడ్, పర్చగాని ఏడుకోండలు, రామారావు, వెంకటనర్సయ్య, నవీన్, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

మధిరలో...

మధిర, ఆగస్టు 27 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ మధిర నియోజక

చింతకానిలో స్వీట్లు పంచుతున్న బీఆర్ఎస్ నాయకులు

చింతకానిలో జై కేసీఆర్ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్గ ఇన్‌చార్జ్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. కొద్దిగా ఆలస్యమైనా న్యాయం తప్పకుండా గెలుస్తుందనే విశ్వాసం తమకు ఉందన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ పార్టీని బెదిరించలేరని, కేసులు, జైళ్లు కొత్త ఏమీ కాదని కమల్‌రాజు అన్నారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, ఆగస్టు 27 : బీజేపీ, కాంగ్రెస్ రెండు కలిసి బీఆర్ఎస్ పార్టీని ఇరుకున పెట్టాలని ఉద్దేశంతో రెండు పార్టీలు ఒక్కటై లిక్కర్ స్కాంలో ఈడీను ఉపయోగించిన బీజేపీ, ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు తెలిపారు. 6 నెలలుగా జైల్‌లో ఉన్న కవితకు బెయిల్ మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీజేపీ లిక్కర్ స్కాం గురించి కవితపై నిరాధారణమైన ఆరోపణలు చేసి అరెస్టు చేయకలిగింది తప్ప ఆ కేసుకు ఎమ్మెల్సీ కవితకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈడీను ఉపయోగించి రాజకీయాలు బీజేపీ పార్టీ చేస్తుందని, ఎమ్మెల్సీ కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆనాడే కేసీఆర్ తెలిపారని, లిక్కర్ స్కాంకు ప్రమేయం లేదని ఎఫ్ఐఆర్‌లో కవిత పేరు లేదని, కుట్రపూరితంగా బీజేపీ తన పబ్బం గడుపుకోడం కోసం అరెస్టు చేసిందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పంబి సాంబశివరావు, శీలం కవిత, రామకోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కిషోర్‌బాబు, మస్తాన్‌వలీ, తిరుపతిరావు, భాస్కర్ ఉన్నారు.

నాగులవంచలో ఘనంగా ఉట్ల పండుగ

చింతకాని, ఆగస్టు 27 : మండలంలో నాగులవంచ రామాలయం కూడలిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉట్టి కొట్టే వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేష ధారణలో అలరించారు. జన్మాష్టమిని పురస్కరించుకొని గ్రామంలో చిన్నికృష్ణుని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

గీతామందిరంలో..

మధిర, ఆగస్టు 27 : శ్రీకృష్ణాష్టమి జన్మాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీవేణుగోపాలస్వామి గీతామందిరంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై సంధ్య పాల్గొని ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గొండేల సూర్యప్రకాశ్‌రావు, రాయలప్రోలు విజయకుమార్‌శర్మ, వెంకటేశ్వర్లు, మాణిక్యాలరావు, చిరుమామిళ్ల విజయరాణి, వేమూరి సునీల్, కర్లపూడి వాసు, కపిలవాయి జగన్మోహన్‌రావు, కమిటీ సభ్యులు కల్యాణ సుబ్బారావు, మహంకాళి రామకృష్ణ, చెరుకూరి కృష్ణారావు, మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి నాగార్జున, జంగా మధు, గాలి ప్రసాద్, పెరుమాళ్ల సత్యనారాయణ, చేడే రామకోటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

రూ. 6.65 కోట్ల ఉపాధి పనులకు సోషల్ ఆడిట్

రేపటి నుంచి గ్రామ సభలు

కూసుమంచి, ఆగస్టు 27 : మండలంలోని 41 గ్రామ పంచాయతీల్లో 2023-2024 సంవత్సరంలో చేపట్టిన సుమారు రూ.6.65 కోట్ల విలువైన పనులకు గురువారం నుంచి గ్రామ పభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. వచ్చే నెల 4వరకు జరిగే గ్రామసభల్లో జరిగిన పనులు వాటికి సంబంధించిన రికార్డులు ఫీల్డ్ విజిట్‌తోపాటు తదితర వాటిని పర్యవేక్షించి, పూర్తిస్థాయి నివేదికను తయారు చేసి 5న మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సీఆర్‌పీలు మాట్లాడుతూ.. ఎక్కడా అవకతవకలు లేకుండా పారదర్శకంగా ఆడిట్ పూర్తి చేయాలని కోరారు. గురువారం గుర్వాయిగూడెంలో ఉదయం 9గంటలకు సోషల్ ఆడిట్ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, ఈసీ కరుణ, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టీఏలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సోషల్ ఆడిట్ ప్రారంభ సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాలను పరిశీలించిన జేసీ

బోనకల్లు, ఆగస్టు 27 : మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో గల గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు స్థలాలను జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ మండలంలోని లక్ష్మీపురంలో 401 సర్వే నెంబర్‌లోని 25 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు ఇంటర్నేషనల్ స్కూల్ స్థలానికి సంబంధించిన వివరాలను జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌కు వివరించారు. సంబంధిత నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ శంకర్‌రావు, ఇన్స్‌పెక్టర్ జీ.లక్ష్మణ్, సర్వేయర్ కృష్ణ, రికార్డు అసిస్టెంట్ మైసూర్ పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

మధిర, ఆగస్టు 27 : నియోజకవర్గకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి

బోనకల్లు : స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

నిర్ధేశించి స్థలాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పరిశీలించారు. సుమారు 5 ఎకరాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మించడానికి మధిర శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యలో ఉన్న స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, డిప్యూటీ సీఎం పీఏ కృష్ణసాగరపు రాజేశ్, రవి, సిబ్బంది ఉన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థల పరిశీలన

ఎర్రుపాలెం, ఆగస్టు 27 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుకభాగంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ తహసీల్దార్ ఎం.ఉషాశారదతో కలిసి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. మొత్తం 25ఎకరాల ప్రభుత్వ స్థలంలో పాఠశాల ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించి ఓటు నమోదు చేపట్టాలన్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బీఎల్‌వోలు ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీవో సురేంద్రనాయక్, ఆర్ఐలు రవి, రాజశేఖర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుంది

ఖమ్మం రూరల్, ఆగస్టు 27 : అర్హులైన రైతులందరికీ పంటల రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు బీ సరిత తెలిపారు. మంగళవారం మండలంలోని పొన్నెకల్ రైతువేదికలో జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో పత్తి, వరి పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రేషన్‌కార్డు లేని రైతులను గుర్తించి వారి కుటుంబాలను ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నామన్నారు. అనంతరం రైతుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏవో ఉమా నగేశ్, రైతు శిక్షణా కేంద్రం ఏవో అరుణకుమారి, ఏఈవోలు అదర్శ్, వంశీ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

కారేపల్లి, ఆగస్టు 27: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను అదనపు కలెక్టర్ ఎస్.శ్రీనివాసాచారి మంగళవారం సందర్శించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో తరగతి గదులు, ల్యాబ్, వంటగదులు, హాస్టల్‌ను పరిశీలించారు. విద్యాబోధనపై సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సిబ్బంది నాగలక్ష్మి, నాగమణి, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల నివారణకు చర్యలు తీసుకోవాలి

కారేపల్లి, ఆగస్టు 27: రాష్ట్ర వ్యాప్తంగా విజృంభిస్తున్న విషజ్వరాల నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విషజ్వరాల నివారణకు కృషి చేయాలన్నారు. రాధాకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రాజ్యం, అరుణ, తిరుపతిరావు, గన్యానాయక్, నర్సింహారావు, రంగ, చిరంజీవి, యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ బోధనకు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

మామిళ్లగూడెం, ఆగస్టు 27 : ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిషు బోధన మెరుగుపరచడానికి ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు, ఆంగ్ల మాధ్యమ ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంగ్లిష్ బోధనకు రోజువారీ ప్రణాళిక రూపకల్పన చేయాలని ఆదేశించారు. నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా ఇంగ్లిష్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. సమావేశంలో డీఈవో సోమశేఖర్ శర్మ, ఏఎంవో రవి, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జగదీష్, రామనాథం, వసంత, రవి పాల్గొన్నారు.

లిఫ్ట్‌ల మరమ్మతులకు నిధులు మంజూరు.. టెండర్లు ఆహ్వానం

'నమస్తే తెలంగాణ'కు స్పందన

పెనుబల్లి, ఆగస్టు 27: ఇటీవల లిఫ్ట్‌లు మూలనపడడంతో 'కాలువ నిండా నీళ్లు – పంట భూములకు బీళ్లు' అనే శీర్షికన ఈ నెల 19న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. దీంతో ఆ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించి పెనుబల్లి మండలంలో తాళ్లపెంట, రాఠోని రెండు లిఫ్ట్‌లు, కల్లూరు మండలంలో బత్తులపల్లి, నారాయణపురం, కొర్లగూడెం లిఫ్ట్‌ల మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా మంగళవారం టెండర్లు పిలిచారు. త్వరగా పనులు పూర్తి చేసి పొలాలకు నీళ్లు అందించాలని రైతులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంకుస్థాపన

ఖమ్మం, ఆగస్టు 27 : వర్షం నీటితో ఇబ్బంది తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఖమ్మం నగరంలోని 29వ డివిజన్ ప్రకాష్‌నగర్‌లో రూ.95 లక్షల వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సరిత, వెంకటేశ్వర్లు, సైదులు, లక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్ పాల్గొన్నారు.

గ్యాస్ లీక్‌తో చెలరేగిన మంటలు

మధిర, ఆగస్టు 27 : గ్యాస్ లీక్‌తో మంటలు చెలరేగడంతో పెనుప్రమాదం తప్పిన ఘటన పట్టణంలో మంగళవారం చోటు చేసుకున్నది. వివరాల్లో వెళ్తే.. పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం సమీపంలోని రిలయన్స్ ట్రెండ్స్ అండర్ గ్రౌండ్‌లో గల బేకరీలో ఒక్కసారిగా వంట గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. వెంటనే స్థానికులు ఫైర్‌స్టేషన్‌ను సమాచారం ఇచ్చారు. ఫైర్‌సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలాన్ని చేరుకొని ఎగిసిపడుతున్న మంటలను ఆర్పివేశారు.

వాహన తనిఖీలలో గంజాయి స్వాధీనం

ఖమ్మం రూరల్, ఆగస్టు 27 : వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో గంజాయి పట్టుబడిన ఘటన మంగళవారం మండలంలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మద్దులపల్లి సమీపంలోని ఎన్ఎస్‌పీ కాలువ వద్ద పోలీసులు సాధారణ తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మిర్యాల ఎల్లయ్య(43) పాండురంగాపురం ఖమ్మం అర్బన్, దేవిశెట్టి వెంకన్న(53) నాయుడుపేటకు చెందిన వారు అనుమానాస్పదంగా కనపడడంతో వాహనాన్ని తనిఖీ చేయగా డిక్కీలో 3.900కేజీల ఎండుగంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.97,500 ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయితో పాటూ ద్విచక్రవాహనం, రెండ్ సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జిల్లా న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌వో రాజు తెలిపారు.

విశ్వనాథపల్లిలో పట్టపగలు చోరీ

కారేపల్లి, ఆగస్టు 27: మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో మంగళవారం పట్టపగలు చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దమ్మాలపాటి రాంబాబు ఇంట్లోకి దొంగలు చొరబడి బీరువా పగులగొట్టి సుమారు 5 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. బాధితుడు రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజారాం తెలిపారు.

ఆన్‌లైన్‌లో మోసం

పెనుబల్లి, ఆగస్టు27: మండలంలోని పాతకారాయిగూడెం గ్రామానికి చెందిన నరుకుల్లా అమరేంద్ర తన వాట్సప్ నెంబర్‌కు ఒక మెసేజ్ రావడంతో దానిని ఓపెన్ చేయగా డైమండ్ ఎక్స్చేంజ్ ఆన్‌లైన్ గేమ్ ఆడితే రెట్టింపు డబ్బులు వస్తాయని, అందుకు రూ.50 వేలు డిపాజిట్ చేయాలని ఉంది. దీంతో అమరేంద్ర అట్టి మెసేజ్ నమ్మి తన ఫోన్ పే నెంబర్ నుంచి 9680631095 నెంబర్‌కు రూ.50 వేలు డిపాజిట్ చేసి ఆన్‌లైన్ గేమ్ ఆడేందుకు ప్రయత్నించగా రూ.5 వేలు ఆన్‌లైన్ గేమ్ నిర్వాహకులు డెబిట్ చేశారు. అమరేంద్ర వారికి వాట్సప్ ద్వారా కాల్ చేసి వివరాలు తెలుసుకోగా ఇంకా డబ్బులు కట్టాలి లేకపోతే నీ డబ్బులు రావని, బ్లాక్ మెయిల్ చేసి బెదిరించారు. దీంతో మోసపోయినట్లు గుర్తించి అమరేంద్ర పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

బోనకల్లు, ఆగస్టు 27 : మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రస్తుత సీజన్‌లో రైతులకు సాగు చేస్తున్న పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించారు. వరి ప్రస్తుతం పిలకదశలో ఉందని, ఈ దశలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు సోకే ప్రమాదం ఉందన్నారు. నివారణకు 0.2 గ్రాములు ప్లాంటోమైసిన్ లీటర్ నీటికి కలిపి వారంరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. పత్తి ప్రస్తుతం మొగ్గ దశలో ఉందని, అధిక వర్షాల వల్ల పొలంలో నీరు నిలిచినట్లైతే వెంటనే కాలువల ద్వారా మురుగునీటిని తీసి వేయాలన్నారు. అనంతరం మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర రైతురుణమాఫీపై రైతులకు ఉన్నటువంటి సందేహాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

ఖమ్మం, ఆగస్టు 27 : ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం పరిశీలించారు. నగర ప్రజలకు అవగాహన కల్పిస్తూ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. www.tekangana.gov.in సిటిజన్ లాగిన్‌లో మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు దివ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 27 : విద్యార్థులు విద్యపై పెట్టాల్సిన ఏకాగ్రతను దారి మళ్లించేలా నేటి సమాజ పరిస్థితులు ఉన్నాయని ప్రజాకవి, కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కార గ్రహీత డాక్టర్ రావులపాటి సీతారాం అన్నారు. మంగళవారం నగరంలోని నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. దేవులపల్లి రామానుజరావు అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్ సీతారాంను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొరుప్రోలు శ్రీరామారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బీ రామయ్య, జయప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

త్రివేణిలో మదర్‌థెరిస్సా జయంతి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 27 : నగరంలోని త్రివేణి పాఠశాలలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలకు పండ్లు, బ్రెడ్, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వేంసూరు, ఆగస్టు 27: ప్రతిఒక్కరు వారివారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లైతే అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఎంపీవో రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం వేంసూరులోని పలువీధుల్లో రహదారుల వెంట ఉన్న చెత్తాచెదారాన్ని, డ్రైనేజీలను శుభ్రం చేయించారు.

కాటమయ్య కిట్లు పంపిణీ

రఘునాథపాలెం, ఆగస్టు 27 : ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన కల్లు గీత కార్మికులకు బీసీ సంక్షేమశాఖ, ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. గౌడ కులస్తులంద